డాక్టరవండి

పోస్టుద్వారా హోమియోపతి చదివి ఎమ్. డి. హెచ్. డిప్లోమా పొందండి: ఉచిత ప్రాస్పెక్టసులకు వ్రాయండి

HIND HOMOEOPATHIC COLLEGE
(ABS) Sonepet (Haryana)



బలం ఆరోగ్యం పొందండి

ఆధునిక శాస్త్రీయవిధ[illegible] త్వరితకరముల నహా[illegible] మతోఉచిత చికిత్సచే[illegible] బడును. స్పెషలి[illegible]

డా॥ రాజా

బలహీనతకు శక్తిహీ[illegible] తకుశాస్త్రీయమైన చికిత్[illegible] చేయబడును. ఒక సారి [illegible] సంప్రదించండి.

ముఖ్యమైనవ్యాధి నివారణ చేయుటకు 12 గం. వ్యవధి అవసరము.

వేళలు: ఉదయము 8 నుండి 1గంటవరకు సాయంత్రము 4 నుండి 9-30 రాత్రి

రాజా డిస్పెన్సరీ
కాచిగూడ, స్టేషన్ రోడ్:
ప్రభాత్ టాకీస్ వద్ద, హైదరాబాద్.

(Khan & Sons)





(ఫ్యాక్టరీ నం. 48 నానక్‌నగర్)
హైదరాబాద్ 18 ఫోన్ 89039
ఆఫీసు: 1-7-378 బాకారం
హైదరాబాద్-20 ఫోన్: 72316

నిరోధ్

కుటుంబ నియంత్రణకు
తులువైన, సురక్షితమైన వద్దతి

ఈనాడు, పిల్లలు యాదృచ్ఛికంగా కాక కోరుకున్నప్పుడు మాత్రమే పుట్టేటట్టు చేసుకోవచ్చు. పిల్లలు పుట్టటాన్ని మీ కోరిక ప్రకారం వాయిదా వేసుకునే శక్తిని మీకు నిరోధ్ యిస్తుంది. నిరోధ్ (కండోమ్) సులువైనది, సురక్షితమైనదీ కాబట్టి ప్రపంచమంతటా దానిని వుపయోగిస్తున్నారు. నిరోధ్‌ను వుపయోగించటంవల్ల మీ ఆరోగ్యం దెబ్బతినదు. నిరోధ్ మేలిరకం రబ్బరుతో తయారుచేయబడినది. దానికి ప్రభుత్వం సబ్సిడీయిస్తోంది. అందువల్లనే 15 పైసలకూ కి చౌపున తక్కువ ధరకు నిరోధ్‌ను అమ్ముతున్నారు నిరోధ్ రబ్బరు తొడుగులను కిరాణా దుకాణాలు, మందుల షాపులు, జనరల్ మర్చెంట్లు, కిళ్లీ దుకాణాలు మొదలైన చోట్ల అమ్ముతున్నారు. తమకుటుంబం మంచినికోరుకునే పురుషులకు—నిరోధ్

70/15

అనూరాధ

కథానిక

జి. జె. మాతృశ్రీ

ట్రైవల్‌తో ముఖం తుడుచుకుంటూ బాత్ రూమ్‌లోంచి మధ్యహాల్లోకి ప్రవేశిస్తున్నారని కాలింగ్‌బెల్ మోతవిని వెళ్ళి తలుపు తెరిచాడు.

"హలో; నువ్వా రాజా! కమిన్" అంటూ లోపలికి దారితీశాడు.

"అలా కూర్చో, ఇప్పుడేవస్తాను. డ్రస్ మార్చుకొని అనూ, రాజు వచ్చాడు"అని వంటింట్లో ఉన్న భార్యను ఉద్దేశించిచెప్పి తను పక్కగదిలోకి వెళ్ళాడు.

రాజు అక్కడేఉన్న సోఫాలోకూర్చుని సోఫాయ్ మీదున్న మ్యాగజైన్ చేతిలోకి తీసుకున్నాడు

"తల్లీ,పిల్లా క్షేమమేనా రాజూ"అంటూ మర్యాదించింది అనూరాధ చేతిలోని టీని టిపాయ్‌మీద ఉంచుతూ.

"అంతా కులాసాగానే ఉన్నారు."

అప్పుడే పైజామా లాల్చీ వేసుకొని రవి వచ్చాడు తనుకూడా ఒక ప్లేటుతో వలహా తెచ్చుకొని రవి పక్కన కూర్చున్నది

ఏమోయ్ రాజూ! కూతురుపుట్టిన సంతోషంలో మమ్మల్ని పూర్తిగా మర్చిపోయినట్లున్నావే. ఈమధ్య అసలు బొత్తిగా కన్పించటం లేదు

అదేమిటండి మొన్ననేగా నాతో మీరు రాజు బజారులోకన్పించి తల్లీ, పిల్లా కులాసాగా ఉన్నారని చెప్పారని చెప్పారు అని అంది అనూరాధ.

పిల్ల అంతా సీపోలికేనోయ్ రాజూ.

ఏమీ కాదు. అంతా తల్లిపోలికే.

విశాలమైన నుదురు, చిన్న గడ్డం, పొడుగాటి వ్రేళ్ళు ఇవన్నీ వాళ్ళనాన్నగారి పోలికకాక మరెవరివి.

అ పెద్దకళ్లు, కొనదేలిన ముక్కు, వొత్తుగా ఉట్టు చూస్తుంటే వాళ్ల అమ్మని చూసినట్లనిపిస్తుంది.

సరే ఇద్దరిపోలికా ఉందనుకుందాం. ఆ నన్నట్టి నిడుపాటి వ్రేళ్లు చూస్తుంటే డాక్టర్ చదివిస్తే మంచి సర్జన్ కాగలదని పిస్తోంది.

ఇంకేం ఇప్పటినుండే చేతికింద ఉంచుకొని తర్ఫీదు ఇవ్వండి.

ముగ్గురూ వలహారాలు ముగించారు అనూరాధ ప్లేట్లు తీసుకొని లోపలికి వెళ్లిపోయింది

"రేపు ఇరవైఒకటవ రోజు బారసాల జరిపించాలని అనుకుంటున్నారు. మీరిద్దరూ అక్కడికే భోజనానికి రండి." అన్నాడు రాజు కాఫీగ్లాసు క్రిందపెడుతూ. మీకోసం ఎదురుచూస్తూ ఉంటాము.

"వెరీగుడ్. అయితే బంధువులంతా వచ్చారన్న మాట."

"ఇంకా రాలేదు. అంతా రేపువస్తారు"

"అయితే ఎన్నిగంటలకు జరుగుతుంది?"

ఉదయం పది గంటలకల్లా పూర్తవుతుంది

"నాకు రావడానికి వీలుకాదు రాజు రెపు ఉదయం ఎనిమిది గంటలకే ఆస్పత్రికి వెళ్ళాలి. ఒచ్చేసరికి చాలా ప్రొద్దుపోతుంది. నాబదులు అనూరాధ వస్తుందిలే" అంటూ అనూరాధవంక చూశాడు రవి.

"మీరు ఎన్నిగంటలకు వచ్చినా సరే, భోజనానికి అక్కడికి రండి" అన్నాడు రాజు.

"అయినా భోజనాలు పెట్టుకుంటే కుదురేరాజూ నా బదులుకూడా పట్టిస్తుందిలే అనూరాధ" అన్నాడు రవి.

ఇది మరీ బాగుంది. అయితే మీకు భోజనం?

"ఇంతపెద్ద పట్టణంలో భోజనమే దొరకదా" అన్నాడు రవి.

"తప్పకుండా రండి ఇకనే వెళ్లోస్తాను" అంటూ రాజు సోఫానుండి లేచాడు.

"అలా బజారుదాకా నేనూ వస్తా పద రాజు" అంటూ సిగరెట్టు వెలిగించుకొని బయలుదేరాడు రవి. ఇద్దరూ బయలుదేరారు.

అనూరాధ ఖాళీకప్పులు లోపలపెట్టి మళ్ళీవచ్చి సోఫాలో కూర్చున్నది. ప్రస్తుతానికి చేసే పనేమీలేదు. రవి వచ్చేసరికి ఎనిమిది గంటలు దాటుతుంది. ఇప్పట్నుంచీ పంట మొదలుపెట్టి చేస్తే ఆయన వచ్చేసరికి చల్లారిపోతుంది తీరిగ్గా కూర్చున్న ఆమె మనస్సులో ఆలోచనలు తేనెటీగల్లా ముసురుకున్నాయ్.

అప్పటికి బి ఎ. పరీక్షా ఫలితాలు తెలిసి నెలరోజులు అయింది. ఏమీ చెయ్యవానికి తోచటం లేదు. కాని, అమ్మ ఎంత వద్దనినా ఆడపిల్ల అత్తగారింటికివెళ్లేదాకా ఈ సంవత్సరం ఆ మూడు ముళ్లూ వేసేస్తే మంచిది. అని అనడం వల్ల రవికి చదువుకొనే అవకాశం లేకపోయింది.

ఏదో సంబంధాలు వస్తున్నవి అందులో కొన్ని అమ్మకు నచ్చినవి మరికొన్ని నాన్నకు నచ్చినవి అమ్మ వరుని వెనుక నున్న ఆస్తిపాస్తులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తే నాన్న వరుని గుణగణాలకు, విద్యార్హతలకు ప్రాధాన్యం ఇచ్చేవారు వీళ్ళిద్దరికి సమన్వయం కుదిరిన సంబంధం అందుబాటులో లేకుండా పోతున్నది.

పరిస్థితులు ఇలా ఉండగా ఒకరోజున అన్నయ్యదగ్గరనుండి ఉత్తరంవచ్చింది.ఒక కంపెనీలోపోస్టు ఖాళీగా ఉన్నది. గ్రాడ్యుయేట్స్‌ను గాని లీనుకోరు. నీవు అక్కడ ఖాళీగా ఉండే బదులు ఈ ఉద్యోగంలో చేరితే బాగుంటుంది కాబట్టి వెంటనే బయలుదేరి రావలసింది. అంటూరాశాడు.

నాన్నగారు కూడా ఈళ్లోలేరు. నువ్వు ఒక్కదానివే ఎలా వెళ్లావే, అందులో ఇదే మొదటిసారి వెళ్లటం అంది అమ్మ.

ఆ మాతం వెళ్లలేనావేం. అన్నయ్యని బస్సు దగ్గరికి రమ్మని టెలిగ్రామ్ ఇస్తాను. ఇక్కడ బస్సులో ఎక్కి అక్కడ దిగటమేగా అన్నాను.

దీనితో అమ్మ కాస్త మెత్తబడింది.

హైదరాబాదుకు టిక్కెట్టు తీసుకొని వెళ్లి బస్సులో ఎక్కాను. హ్యాండ్‌బ్యాగ్ చైన చెట్టి, ప్లాస్టిక్ బుట్టని సీటు క్రిందికి నెట్టి కిటికీ ప్రక్కగా ఉన్న సీటులో కూర్చున్నాను. అమ్మకూడా బస్సుస్టాండ్ వద్దకు వస్తానంటే వద్దని చెప్పి, నేనే వచ్చాను.నేనిచ్చిన టెలిగ్రామ్‌అన్నయ్యకు అందిందో లేదో? అన్నయ్య ఒకవేళ రాకపోతే ఏం చెయ్యాలి? అడ్రస్ ఉంది కనుక ఎలాగో ఇంటికివెళ్లాలి మనస్సంతా ఆలోచనలతో నిండిపోయింది.

డ్రైవర్ తన సీటులోకి వచ్చి హారన్ మ్రోగించాడు. బస్సు బయలుదేరుతుండగా ఒక వ్యక్తి కంగారుగా బస్సులోకి ఎక్కాడు. అతని వాలకాన్ని చూస్తే పరిగెత్తుకొని వచ్చినట్లున్నది. బుజానికి వ్రేళాడుతున్న చిన్న ఎయిర్‌బ్యాగ్ తప్ప మరేమీ లగేజీలేదు.

బస్సువేగాన్ని అందుకున్నది. బస్సు స్టాండు దాటి రెండు ఫర్లాంగులు వచ్చింది అతను వచ్చి తన సీటు ప్రక్కనే నిలబడ్డాడు.

"గుడ్‌లక్" అని వెనకనుంచి ఎవరో అనడంతో ఆలోచనలనుండి తెప్పరిల్లి వెనక్కి తిరిగి చూశాను. దాదాపు అందరి కళ్ళూ నా మీదనే ఉన్నాయి. బస్సులోని సీట్లన్నీ భర్తీ అయినాయని నా ప్రక్కనే ఉన్న సీటు బక్కదే ఖాళీగా ఉందని గ్రహించడానికి ఎంతో సేపు పట్టలేదు.

నా సీటుకు ముందుగా ఒక యువక జంట కూర్చొని ఉన్నది. ఆ వ్యక్తి అక్కడికి వెళ్లి దయచేసి మీరు అక్కడ కూర్చుంటారా అంటూ అడిగాడు.

ఆమె అతనివంక చూసింది. అతను "సారి" అన్నాడు.

ఆవ్యక్తి వెనక్కి తిరిగి వచ్చాడు.

"పరవాలేదు. ఇక్కడ కూర్చోండి" అన్నాను.

ఆవ్యక్తి రెండు నిమిషాలు తటపటాయించాడు. తరువాత చేతికున్న బ్యాగ్‌తీసి సీటుమీదపెట్టి దాని ప్రక్కన కూర్చున్నాడు. ఇద్దరిమధ్య బ్యాగ్ అడ్డముంది.

బస్సు వేగంగా పోతున్నది. చలిగాలి రివ్వురివ్వున కిటికీలోంచి లోపలికి దూసుకొని వస్తున్నది.

నాపేరు రాజు ఉద్యోగార్థినై హైదరాబాదు వెళుతున్నాను. మీరు నిశ్చితంగా కూర్చోవచ్చు అన్నాడు

తను అతనివంక చూసింది. నన్నని లైటువెలుగులో అతని ముఖం నిర్మలంగా ఉంది. నిశ్చలమైన అతని ముఖభంగిమ చూస్తే అతని మాటలు పూర్తిగా నమ్మవచ్చు అనిపించింది.

అద్దాన్ని క్రిందికిదించి తలదానికి ఆనించి కూర్చోవటంతో కొద్దిగా నిద్రబట్టింది. అలా ఎంతసేపు నిద్రపోయానో తనకే తెలియదు. ఒక్కసారిగా మెలకువ వచ్చింది. ప్రక్కకి తిరిగి చూశాను. అతను సీటుకు ప్రక్కగాఉన్న కడ్డీని ఆధారం చేసికొని కునికిపాట్లు పడుతున్నాడు. మధ్యనున్న సంచి అతను కూర్చోడానికి కొంత ఆటంకంగానే ఉన్నది

బస్సు ఆగ్రాంధి అతనుకూడా లేచాడు. జేబులోనుండి బీడీవెలిగ తీసి రెండుసార్లు తలదువ్వుకున్నాడు.

"టీ తాగుదాం వస్తారా" అంటూ అడిగాడు.

"పదండి" అంటూ తలకు కట్టుకున్న మఫ్లర్ తీసి సీటుమీద ఉంచి అతనిని అనుసరించాను.

టీకి డబ్బులు అతనే చెల్లించాడు. మళ్లీ వచ్చి ఎవరిసీట్లో వాళ్లం కూర్చున్నాం.

"సంచీ తీసి సరిగా కూర్చోండి" అన్నాను.

"పర్వాలేదు లెండి. అది ఉన్నందు వల్ల నాకేమి ఇబ్బంది లేదు" అన్నాడు.

బస్సు హైదరాబాద్ చేరుకుంది. బస్సు స్టాండు వద్ద అన్నయ్యను చూడగానే మనస్సు తేలికపడింది. సామాన్లు అన్నీ అన్నయ్యకు అందించాను. మెల్లగా అందరిని తప్పుకుంటూ బస్సు దిగాను.

అన్నయ్య కన్పించిన సంతోషంలో రాజు సంగతి పూర్తిగా మర్చిపోయాను. అతని కోసం చుట్టూ చూసాను. అప్పటికే అతను ఒక రిక్షా కుదుర్చుకొని అందులో ఎక్కాడు. అతనితో వెళ్లోస్తానని చెప్పటం మరిచినందుకు మనస్సు చాలా బాధ పడ్డది

న్యూటర్‌వచ్చి ఇంటిముందాగింది.

అమ్మా, నాన్న కులాసాగా ఉన్నారా? అంటూ పలకరించింది పదిన తనని.

"ఆఁ! అంతా కులాసానే!"

"రాజ్యం! కాఫీ తీసుకురా" అన్నాడు అన్నయ్య.

"స్నానం చేసినాక తాగుతాను పదిన" ఉండు. వేడినీళ్లున్నాయ్ తోడిసాను. ప్రయాణపు బడలిక తీరుతుంది. అంటూ లోపలికి వెళ్లింది.

స్నానంచేసి, కాఫీ త్రాగేసరికి కొంత ప్రయాణపు బడలిక తగ్గినట్లనిపించింది. అన్నయ్య గదిలోకి వెళ్ళాను. ఆ గది చాలా పెద్దది ఎంతో పరిశుభ్రంగా ఉంది. ఒక ప్రక్కనున్న అల్మారాలో పెద్దపెద్ద పుస్తకాలు పేర్చిఉన్నాయ్. గోడకి అనుకుని ఒక టేబుల్ దానిమీద రేడియో ఉన్నాయ్. టేబుల్‌క్రింద నా సామాను ఉన్నది. నా ప్లాస్టిక్ బుట్ట బయటికి లాగి, టర్కీటవల్ తీశాను. నల్లటి ప్లాస్టిక్ కవరు వేసిన డైరీ ఒకటి అందులో కనిపించింది.

"ఇందులోకి ఎలావచ్చింది." ఆశ్చర్యపోతూ ఆ డైరీపేజీలు తిరగేశాను. ఆశ్చర్యం! అది రాత్రి తనతో ప్రయాణం చేసిన రాజుది. బహుశ అది అతని జేబునుండి జారి సీటు క్రిందఉన్న నా బుట్టలో పడ్డట్టుంది. ఆ డైరీ అతని పూర్తి వివరాలన్నీ తెలియజేస్తున్నది. బి. కామ్ ఫస్టు క్లాసులో పాసై ఆరునెలలనుండి ఉద్యోగం దొరకలేదు. తల్లీ, పెళ్ళికావలసిన చెల్లెలు, థర్డ్ ఫారమ్ చదువుచున్న తమ్ముడు ఉన్నారు. అన్నయ్య పనిచేస్తున్న ఆఫీసులో ఆఫీసులో అసిస్టెంట్ పోస్టుకు జరగబోయే ఇంటర్‌వ్యూకి వచ్చాడు. ఎంత విచిత్రం! తను, నేను ఒకే ఉద్యోగం కోసం వచ్చాం ఇక్కడికి. అతనికి ఆ ఉద్యోగం జీవనోపాధి కాబోలు. తనుమాత్రం కాలక్షేపం కోసంచేయబోతున్నది నేనుఅతనిదిపోటీగా వస్తున్నానని తెలిస్తే అతను మర్యాదగా ప్రవర్తించేవాడా? అతని ప్రవర్తనకు,నేను ఇక్కడికి రావటానికి ఏమీ సంబంధం లేదు.

పదిన భోజనానికి పిలవటంతో ఆలోచనలనుండి తేరుకొని లోపలికి పోయింది. అన్నయ్య ఆఫీసులో పనిఉందని తొందరగా వెళ్ళాడు. భోజనం చేసిన తర్వాత హాయిగా నిద్రపట్టింది.

అన్నయ్య, నేను బాబామీద కూర్చున్నాము. పదిన ప్రేంద పందుప్రయత్నంలో ఉంది వెన్నెల రాతులు కావడంతో పకృతిమాత ధవళ వస్త్రాన్ని ధరించినట్లున్నది. చిట్టిగోడమీద అమర్చిన కుండీలలోని పూలమొక్కల మీదుగా వచ్చిన గాలి ఎంతో సౌరభాల్ని మోసుకువస్తున్నది.

ఇంటి సంగతులు అడిగిన తర్వాత "రేపేనమ్మా నీ ఇంటర్వ్యూ. సరిగా పదిన్నర గంటలకు ఆఫీసుకు రా" అన్నాడు అన్నయ్య

నేను ఏమీ మాట్లాడలేదు

నేను వినలేదేమోనని మళ్ళీ చెప్పాడు అన్నయ్య.

"నాకు ఈఉద్యోగం చెయ్యాలనిపించటము లేదన్నయా" అన్నాను నెమ్మదిగా.

"అదేమిటమ్మా అలా అంటున్నావు" అన్నాడు ఆశ్చర్యంగా.

నాకంటే ఎక్కువ అర్హతలు గలవారు ఉన్నారు. నేనేదో కాలక్షేపం కోసం చేరబోతున్నాను. నేను వాళ్ళకి పోటీరాదలచుకోలేదు

నువ్వు చెప్పేది నాకేమీ అర్థం కావటం లేదు

"సేరాక విశేషం చూపిస్తాను రా" అంటూ క్రిందికితీసుకెళ్ళింది తను. నల్లటి ప్లాస్టిక్ కవరు చేసిన డైరీ అన్నయ్య చేతికిచ్చాను

ఏమిటమ్మా ఇది?

చప్పే చూడు.

"ఇది నీకెక్కడ దొరికింది?" అంటూ ప్రశ్నించాడు అయిదు నిముషాల తర్వాత

బస్సులో బయలుదేరిన దగ్గర నుండి జరిగినదంతా చెప్పాను.

అయితే నువ్వు అతనికి పోటీగా రానంతమాత్రాన ఈ ఉద్యోగం అతనికే వస్తుందనే నమ్మకం ఏమిటి? ఇంటర్వ్యూకి ఎంతోమంది వస్తారు.

అది అతని అదృష్టంమీద ఆధారపడి ఉంది. నేనువస్తే ఆ ఉద్యోగం ఇంకొకరికి వచ్చే అవకాశం ఉండదుకదా

"మంచిదమ్మా!" అంటూ అన్నయ్య లేచాడు.

అన్నయ పెదవులమీద నిల్చిన చిరునవ్వుని నేను గమనించకపోలేదు. ఎందుకో మౌనంగా వెళ్ళిపోయాడు.

* * *

రోజులు గడుస్తున్నాయి. పదినతో కలిసి హైదరాబాదులో చూడవలసిన విశేషాలన్నీ చూశాను. అప్పుడే అమ్మ దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. నువ్వుకూడా ఇంట్లో లేకపోతే ఇల్లంతా చిన్నబోతోంది రేపెలాగు వివాహం అయిన తర్వాత నిన్ను విడిచి ఉండకతప్పదు. ఉద్యోగం వద్దూ, ఏమీవద్దు వెంటనే వచ్చేయి అంటూ రాసింది.

అన్నయ్య శనివారంనాడు రాత్రి బస్సుకి టిక్కెట్టు రిజర్వు చేయించుకొచ్చాడు ఆరోజు సాయంత్రం ఆఫీసునుండి రాగానే రాజు సెలక్ట్ అయినాడని చెప్పాడు.

మీ చెల్లెలు ఇంటర్‌వ్యూకి రాలేదే మోయ్ మిస్టర్ ప్రకాశం" అని ప్రశ్నించాడు మేనేజర్.

నేను మా చెల్లెలి వివాహం ఈ సంవత్సరం జరపాలని నిశ్చయించుకున్నాను, అందువల్ల ఆమె ఈ ఉద్యోగానికి రావడానికి వీలులేక పోయింది" అని చెప్పాడు ప్రకాశం.

అన్నయ్య భోజనంచేస్తూ వదినతో ఏవో చెప్తాన్నాడు నా గురించి, నేను మనస్సులోనే ధన్యవాదా లర్పించుకున్నాను.

సాయంకాలం బస్‌స్టాండ్ వరకు అన్నయ్య, వదిన ఇద్దరూ వచ్చారు,నన్ను బస్సు ఎక్కించడానికి. సామానంతా బస్సులో సర్దుకుంటున్నాను.

"నమస్కారమండి"?

అన్నయ్య ప్రక్కకి తిరిగి చూశాడు. నమస్తే, ఏమిటిలా వచ్చారు?

నా స్నేహితురాలకు వెళ్ళుంటేపంపించటానికి వచ్చాను. తిరిగి వెళ్ళుతుంటే మీరు కనిపించారు. ఈమె.....ప్రక్కకు తిరిగి ఆశ్చర్యంగా అన్నాడు.

"మైస్టర్" అన్నారు నవ్వుతూ అన్నయ్య"

"ఇప్పుడే వస్తాను" అంటూ బస్సులోకి ఎక్కి హ్యాండ్‌బ్యాగ్‌లోని డైరీని తీసుకొని వచ్చి ఇచ్చాను.

"అరె ఇది మీ దగ్గిర కెలా వచ్చింది"

"నా ప్లాస్టిక్ బుట్టలో కన్పించింది బహుశా మీ జేబు నుండి జారి సీటు కింద ఉంచిన నా బ్యాగ్‌లో పడిఉంటుంది. ఇంటికి వెళ్ళిన తర్వాతగానీ నేను దానిని చూడలేదు. "ఏమీ అనుకోకండి" అన్నాను.

"నో నో"

నువ్వాడైరీకి థ్యాంక్స్ చెప్పాలోయ్ మిస్టర్ రాజు.దాని పట్లే నీవు ఉద్యోగంలో సెలక్టు అయ్యావు.

రాజు ఆశ్చర్యంగా చూశాడు

నా సిస్టర్‌కూడా ఇదే ఉద్యోగానికి వచ్చింది. కానీ ఆ డైరిని చూసినతర్వాత తన మనస్సు మార్చుకొన్నది. ఆతర్వాత ఆస్థానంలో నువ్వు చేరావు అన్నాడు అన్నయ్య

డ్రైవర్‌వచ్చి హారన్ మ్రోగించగానే వచ్చి తనసీట్లో కూర్చున్నది.

"థ్యాంక్యూవెరీమచ్"అన్నాడుఅతను.

"నో మెట్టర్"అని అంటుండగా బస్సు బయలు దేరింది.

తర్వాత రెండు సంవత్సరాలకు కాని తనవివాహం నిశ్చయం కాలేదు. నాన్న డాక్టర్ రవితో సంబంధం కాయం చేద్దామని అనుకుంటున్నానని అన్నయ్యకి ఉత్తరం రాశాడు. ఆఉత్తరం చూసుకొని అన్నయ్య ఇంటికి వచ్చాడు.

"ఏమ్మా ఈ సంబంధం నీ కిష్టమేనా" అంటూ నన్ను ప్రశ్నించాడు అన్నయ్య నా గదిలోకి వచ్చి,

"మీ కిందరికీ నచ్చితే నాకు ఇష్టమే" అన్నాను.

అన్నయ్యతోపాటు వారం రోజులు ముందుగా రాజుకూడా వచ్చాడు నా వివాహానికి. అన్ని పనులలో అన్నయ్యకు సాయంచేస్తున్నాడు పెండ్లి బాగాజరిగింది

రవికి హైదరాబాద్‌లోనే ఉద్యోగం కావటంవల్ల తరచుగా రాజు మా ఇంటికి వచ్చేవాడు. తన సరళ స్వభావంవల్ల రవికికూడా ఆత్మీయుడైనాడు.

ఆ మరుసటి సంవత్సరమే రాజుకు కూడా వివాహం జరగటం, ఉద్యోగంలో పదోన్నతికూడా అయింది. అన్నయ్యని బ్రాంచి మేనేజర్‌గా విజయవాడ బదిలీ చేశారు.

"పాలు తీసుకోమ్మా" అనే పాలవాని మాట వినేవరకూ తన ఆలోచనలనుండి తేరుకోలేదు అనూరాధ, వెళ్ళి పాలగిన్నె తెచ్చి పాలుపోయించుకుంది.

"రాజు కూతురుకి ఏం ప్రజంటేషన్ ఇద్దాం" అంది భర్తతో.

"ఆ పోర్టుపోలియో నాది కాదుగా" అదేదో నువ్వేచెయ్యి.

మర్నాడు రవి ఆస్పత్రికి వెళ్ళాడు.

అనూరాధ స్నానాదికాలు ముగించుకొని రాజు ఇంటికి బయలుదేరింది.

"అన్నగారు రాలేదేం లేదూ" అంటూ ప్రశ్నించింది. సరళ కాఫీ చేతికిచ్చింది.

అయనకు జ్వరం ఉంటే ఆస్పత్రికి వెళ్ళాడు. సాయంత్రం వస్తానన్నారు.

"పురోహితుడువచ్చు లంతా సిద్ధమైంది. మీరొస్తే పీటల మీద కూర్చుంటే కార్యక్రమం మొదలు పెడదాం" అంటూ పురోహితుడు తొందరచేస్తున్నాడు.

పురోహితుడు ఒక పళ్ళెం నిండా బియ్యంపోసి రాజుకిచ్చాడు "మీరు పెట్టదలచుకున్న చోట మీటో దానిలో రాయండి" అని ఒక ఉంగరాన్ని రాజుకు ఇచ్చాడు

రాజు సరళ ముఖంలోకి చూశాడు. ఆమె ఏమీ చూడలేదు. ఆమె మౌనంగా "మీ ఇష్టం" అంది

అమ్మమ్మ పేరు నాయనమ్మ పేరు కలిపిపెట్టమని చెప్పాలని ఎవరో సలహా ఇచ్చారు

"అనూరాధ" అంటూ రాజు పళ్ళెంలో రాశాడు.

ఆపేట విన్న అనూరాధ ఆశ్చర్యపోయింది.

ఎవరికి తోచినట్లు వాళ్ళు పద్యాలు చదివించారు

అందిరూ చదివించిన తర్వాత లేచి వచ్చి అనూరాధ తను రెప్పెర వ్రాసి రాతి ఉంగరాన్ని పిల్ల వేళికి తొడిగింది. నన్నుగా పొడుగా ఉన్న పాప చేతికి ఆ ఉంగరం ఎంతో అందాన్నిచ్చింది

"అత్త ఏం రెప్పెంజో చూశావా" అన్నాడు రాజు పాప బుగ్గమీద చిటికి వేస్తూ

"చూశాను" అన్నట్టు కుడుపువ్వులు చిందించింది పాప.

ఇండియన్ ఎయిర్‌లైన్

ఎయిర్‌పోర్ట్, మెయిన్ బుకింగ్ ఆఫీసు మరియు హేంగర్స్‌వద్ద గల శానిటరీ మరియు ప్లంబింగ్ ఇన్‌స్టాలేషన్స్ మెయింటినెన్సు కొరకు శానిటరీ మరియు ప్లంబింగ్ కంట్రాక్టర్లనుండి సీలు చేయబడిన వార్షిక టెండర్లు కోరబడుచున్నవి. పని పద్ధతి మరియు తదితర వివరములను వర్క్స్ ఇంజనీర్ కార్యాలయంనుండి పని చేయు రోజులలో ఉదయం 10 గం. నుండి సాయంకాలం 4 గం. వరకు, శనివారములలో ఉదయం 9 గం.నుండి మధ్యాహ్నం 12 గం. వరకు పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లు ఈదిగువ సంకేతము చేసిన వారికి 15-1-1971 తేదీ సా.3గం. లోగా అందజేయవలెను

చీఫ్ ఇంజనీర్
ఇండియన్ ఎయిర్‌లైన్స్, బేగంపేట.

వి చ్చే య డి:
అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం, హైదరాబాద్
జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 1971 వరకు
కోళ్ళ ప్రదర్శన జనవరి 18, 19, 20 తేదీలు
దరఖాస్తులకు ఆఖరుతేదీ 16-1-71 రాత్రి 8-00 గంటలు
ఎంట్రీలు: 17-1-1971 తేదీ ఉదయం 9-00 గంటలు
శునక ప్రదర్శన: జనవరి 24 వ తేదీ
పశు ప్రదర్శనం: జనవరి 28 వ తేదీ



పోయినయౌవనము సమకూర్చుకొనండి

పురుష వ్యాధులకు : బలము ఉత్సాహము యౌవనము పొందుటకు

స్త్రీల వ్యాధులకు : బహిష్టు సంబంధమైన శూలతో సంవత్సరముల కొలది మాతృత్వము ధరించక అంటువ్యాధులే కాక గర్భస్థ వ్యాధులకు చికిత్సచేయబడును కావున మీరు నివారణ కొరకుగాను న్యయంగా డా॥ చౌదరి (గవర్నమెంటు రిజిష్టర్డు) గారిని ఉదయం గం. 9 నుండి మ॥ 1-00 సా॥ 4-00 నుండి 8-00 గంటలవరకు సంప్రదించండి. ఆదివారంకూడా తెరచియుండును

రాయల్ డిస్పెన్సరీ
నవరంగ్ టాకీసు ఎదుట, జాంబాగ్ రోడ్, హైదరాబాద్.

Hostalen PIPES for WATER, ACIDS & CHEMICALS
Fin-Flex CABLES HOUSE WIRING FLEXIBLES & HOOKUP WIRES
BST PIPES for WATER, GAS & STEAM
Toshiba ANAND LAMPS LTD. FLUORESCENT TUBES INCANDESCENT LAMPS
KENT Tiles ACID PROOF COLD & HOT RESISTANCE
Hostalen CONTAINERS for FOOD PRODUCTS PHARMACEUTICALS ACIDS & CHEMICALS

నీటి సరఫరాకు చంప్లాస్ — పి. వి. సి. పైపులు
జెర్సీ కాస్ కార్బాస్
డిస్ట్రిబ్యూటర్స్
సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజన్సీస్) ప్రైవేట్ లిమిటెడ్
(రిజిస్టర్డ్ కార్యాలయం 99 ఆర్మేనియం స్ట్రీట్ మదరాస్-1)
7-3-692 రాష్ట్రపతిరోడ్ పి. ఒ. బాక్స్ నెం. 1579
తంతి: ("SICAL") సికిందరాబాద్ ఫోన్: 745791

(ARTEX)

తెలుగు లిపి సంస్కరణ

(తరువాయి)

బడినవి తొలగించబడ్డ అక్షరాలు:

(1) అచ్చులలో 'ఌ' 'ౡ'

(2.) హల్లులలో వర్గయుక్కులు(మహాప్రాణులు)-
'ఖ', 'ఘ', 'చ' 'ఝ', 'ఠ', 'ఢ', 'థ', 'ధ', 'ఫ', 'భ', 'ఛ', 'ఝ', లు

(3) తొలగించబడ్డ గుణింతపు గుర్తులు: ి ీ ెు, ొ
(ఈ దీర్ఘము ి ీ ెు, ొ
(ఊ దీర్ఘము) ి ీ ెు, ొ

(ఒత్తవు గుర్తు)

సంస్కరించబడ్డ అక్షరములలో లోపించినవి:

అచ్చులు: ఆ, ఈ, ఊ, ఋ, ౠ, ఓ, ఔ లు

హల్లులు: ఙ, ఞ లు.

తీసివేసినవి, లుప్తమైనవి పోగా మిగిలిన అరాక్షరములు:

అచ్చులు: అ, ఇ, ఉ, ఎ, ఏ, ఐ, ఒ, ఔ, ం, ః, ఁ

హల్లులు: క, గ య, ర, ఱ
చ, జ ల, శ, వ
ట, డ శ, ష, స
త, ద, న హ, ళ
వ, బ, మ వు వు

గుణింతపు గుర్తులు

అ, ఉ, వత్రుసుడి దీర్ఘములకు ... — ా, ూ
ఈ, ఏ, ఓ, దీర్ఘములకు ... — ీ, ే, ో
ఉత్వమునకు కొమ్ము ... — ు
వత్రుసుడికి ... — ృ
ఒత్వమునకు ... — ొ
హల్లు గుర్తు ... ్

అర్ధాక